**SKR & SKR GOVT.COLLEGE FOR WOMEN (A), KADAPA**
**NAAC Re -Accredited with ''B'' Grade**
Affiliated to Yogi Vemana University
**NSS, UNIT-I&II and NCC**

# Report
**on**
# RASTRIYA EKTA DIWAS
# 31.10.2024

SKR & SKR Government College for Women (A), Kadapa NSS Units and NCC Unit jointly organized the activities like Run for Unity, NCC Parade, Quiz, Drawing, Elocution competitions on the life story of Sardar Vallabhbhai Patel on the occasion of National Unity Day (Ekta Diwas) on 31.10.2024 under the leadership of respected Principal sir Dr.v.Saleem Basha, M.Sc, B.Ed, Ph.D.

Rashtriya Ekta Diwas or National Unity Day is observed every year on 31 October in India. This day commemorates the birth anniversary of Sardar Vallabhbhai Patel known as the Iron Man of India. Patel played a major role in the political integration of India. Sardar Vallabhbhai Patel was instrumental in India's independence struggle, and then for the integration of over 500 princely states into the Union of India. On this day in the year 2018 the Prime Minister of India had unveiled the Statue of Unity at Kevadia, Gujarat which is the world's tallest statue. The Statue of Unity is the world's tallest statue with a height of 182 metres.



College Principal Dr.V.Saleem Basha, staff and the students paid heartfelt tributes to Sardar Patel by offering garland as a symbol of respect and admiration for his significant contributions towards national unity and integration.










# Ekta Diwas Pledge by Principal Dr.V.Saleem Basha, staff and the students

## RASHTRIYA EKTA DIWAS PLEDGE

I solemnly pledge that I dedicate myself to preserve the unity, integrity and security of the nation and also strive hard to spread this message among my fellow countrymen. I take this pledge in the spirit of unification of my country which was made possible by the vision and actions of Sardar Vallabhbhai Patel. I also solemnly resolve to make my own contribution to ensure internal security of my country.











## Drawing Competition on Ekta Diwas




## March Fast by NCC Unit







## Paper Clippings of News Reports

ఆంధ్రప్రభ

### ఘనంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సలీం బాషా

**కడప ఎడ్యుకేషన్, అక్టోబర్ 30 (ఆంధ్ర ప్రభ):** కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాలలో బుధవారం రాష్ట్రీయ ఏక్తా దివాస్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సలీంబాషా మాట్లాడుతూ గురువారం అనగా అక్టోబర్ 31వ తేదీ సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్ ను ముందస్తుగా కళాశాలలో ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. స్వతంత్ర భారత తొలి ఉప ప్రధాని, హోం మంత్రి, సమాచార ప్రసార శాఖ మంత్రిగా పనిచేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ రాష్ట్రాల శాఖా మంత్రిగా భారత దేశ నిర్మాణ బాధ్యతలు చేపట్టారు. సామ, దాన, బేధ, దండోపాయాలతో మొత్తం 562 సంస్థానాలను భారత్లో విలీనం చేయగలిగారు. అప్పటి వరకూ ఎవరికి వారే యమునా తీరుగా ఉన్న సంస్థానాలు, ప్రాంతాలు నెహ్రూ-పటేల్ సారథ్యంలో ఏకమయ్యాయి. బ్రిటిషర్ల యొక్క విభజించు పాలించు అనే విధానానికి పటేల్ స్వస్తి పలికారు. స్వాతంత్ర అనంతరం దేశంలో ఏర్పడ్డ అనిశ్చితిని, అనైక్యతను తన చతురతతో పటేల్ పరిష్కరించారు. తొలి నుంచి విభజించు పాలించు విధానాన్ని అవలంభించిన ఆంగ్లేయులు మత ప్రాతిపదికన అఖండ భారతావనిని రెండు ముక్కలుగా చేశారు. అలాగే వెళ్తూ వెళ్తూ దేశంలోని సంస్థానాలకు స్వయం నిర్ణయాధికారాన్ని కూడా కట్టబెట్టారు. దీని ప్రకారం తమకు నచ్చితే సంస్థానాధీశులు భారత్ యూనియన్లో విలీనం కావచ్చు లేదా మీరు భారత్లో లేదా పాకిస్థాన్లో విలీనం కావచ్చు లేదంటే మీకు మీరు సొంతంగా రాజ్యాలు ఏలుకోవచ్చనే స్వేచ్ఛను ఇచ్చారు. దీంతో సంస్థానాధీశులకు ఎక్కడలేని శక్తి వచ్చింది. ఎవరికివారు జెండా ఎగరేయడం మొదలుపెట్టారు. అన్నింటికీ మించి హైదరాబాద్, జూనాగఢ్, కశ్మీర్ లాంటి కీలక సంస్థానాలపై పాకిస్థాన్ కన్నేసింది. ఒకవేళ అవి పాక్లో కలిసిపోతే నిత్యం అశాంతి, అస్థిరత, ఘర్షణే. ఒకే ఇల్లులా ఉండాల్సిన దేశంలో ఇన్ని వేరు కుంపట్ల మంటలు భరించాలా? ఇలా కుదరదు.. పిల్ల రాజ్యాలన్నింటి తల్లి భారతి ఒడిలో చేర్చాలి. దేశమంతా ఒక్కటిగా ఉండాలి. దీనికోసం సమస్యను తనదైన శైలిలో పరిష్కరించి ఇండియన్ బిస్మార్క్గా వల్లభాయ్ పటేల్ మన్ననలు అందుకున్నారు. జర్మనీ ఏకీకరణలో బిస్మార్క్ పాత్ర ఎలాంటిందో భారత యూనియన్లో స్వదేశీ సంస్థానాలు వీలినం చేయడంలో పటేల్ యొక్క ఉక్కు సంకల్పం అలాంటిది. 1947లో స్వాతంత్రం వచ్చేనాటికి దేశంలో 565 స్వదేశీ సంస్థానాలు ఉన్నాయి. వీటిలో కశ్మీర్, జునాగఢ్, హైదరాబాద్ మినహా మిగిలినవి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితో బేషరుతుగా భారత సమాఖ్యలో అంతర్భాగమయ్యాయి. ఇంతటి గొప్ప చరిత్ర కలిగిన ఉక్కుమనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు భారత దేశ స్వాతంత్ర పోరాటంలో, దేశ సమగ్రత లేదా ఐక్యత కోసము ఎంతో ముఖ్యమైన కీలక పాత్ర పోషించిన పటేల్ జన్మదినాన్ని రాష్ట్రీయ ఏక్తా దివాసుగా జరుపుకోవడం 2014 సంవత్సరం అక్టోబర్ 31 నుండి భారత ప్రభుత్వము అధికా రికంగా ప్రకటించినది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ తో పాటు ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అర్థశాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ జి. విజయలక్ష్మి దేవి, ఎన్సిసి అధికారం డాక్టర్ బి.స్వరూప, ఐక్యుసి కోఆర్డినేటర్ డాక్టర్ సి వి. కృష్ణవేణి, డాక్టర్ గురు మోహన్ రెడ్డి, శ్రీరామ రెడ్డి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

31/10/2024 | Kadapa | Page : 3
Source : https://epaper.prabhanews.com

సాక్షి

### ఘనంగా ఏక్తా దివస్

**వైవీయూ:** కడప నగరంలోని ఎస్కేఆర్ అండ్ ఎస్కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకుని బుధవారం ముందస్తుగా రాష్ట్రీయ ఏక్తా దివస్ వేడుకలు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ పీఓ డా. విజయలక్ష్మి, ఎన్సీసీ అధికారి డా. స్వరూప, కృష్ణవేణి పాల్గొన్నారు.

31/10/2024 | YSR Kadapa (Kadapa City) | Page : 9
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

● రాష్ట్రీయ ఏక్తా దివస్ను పురస్కరించుకొని స్వతంత్ర భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభ్భాయ్పటేల్ జయంతిని కడప నగరంలోని ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ వి.సలీం బాషా, అధ్యాపకులు, వాలంటీర్లు... పటేల్ చిత్రపటానికి నివాళులర్పించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ స్వతంత్ర భారతావనిని ఏకం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఎన్ఎస్ఎస్ పీవో జి.విజయలక్ష్మీదేవి, అధ్యాపకులు బి.స్వరూప, సీవీ కృష్ణవేణి, గురుమోహన్రెడ్డి పాల్గొన్నారు.

**వేంపల్లె:** వేంపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ యోగాంజనేయులు, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఓబుల్రెడ్డి, సతీష్, శ్రీకాంత్రెడ్డి, మల్లేశ్వరమ్మ, నాగలక్ష్మిదేవి పాల్గొన్నారు.

Date : 31/10/2024 EditionName : ANDHRA PRADESH( YSR ) PageNo :

### ఘనంగా ఏక్తాదివస్

కడప ఎర్రముక్కపల్లె, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): కడప నగరం కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా డిగ్రీకళాశాలలో ముందస్తు రాష్ట్రీయ ఏక్తాదివస్ను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సలీంబాషా మాట్లాడుతూ అక్టోబరు 31న సర్దార్ వల్లభాయ్పటేల్ జన్మదినం పురస్కరించుకుని రాష్ట్రీయ ఏక్తాదివస్ను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓలు డాక్టర్ విజయలక్ష్మీదేవి, డాక్టర్ స్వరూప, ఐక్యూసీ కోఆర్డినేటరు డాక్టర్ సీవీ క్రిష్ణవేణి, డాక్టర్ గురుమోహన్రెడ్డి, శ్రీరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పటేల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్